సూర్య
18వ వసంతంలోకి
అన్నమయ్య
బుధవారం 26 మార్చి 2025 : పేజీలు 8

## మూడవ తేదీకి ఖరారైన బలిజపల్లి గంగమ్మ జాతర



**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలంలోనే కాకుండా కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల్లో రాజంపేట బలిజపల్లి గంగమ్మ జాతర అంటే ఓ ప్రత్యేకత సంతరించుకుంది. ఇక్కడ జాతర నిర్వహిస్తే మండలాలకు మండలాలు, గ్రామాలకు గ్రామాలే తరలి వస్తూ అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకుంటూ గంగమ్మ తల్లిని

మిగతా 2లో

# జనసేన ఆశలు నెరవేరేనా...!

- నామినేటెడ్ పోస్టుల్లో గలాసు పట్టుకునేది ఎవరు?
- ఆశగా ఎదురుచూస్తున్న పలువురు జనసేన నాయకులు,,,
- నామినేటెడ్ పోస్టుల పై మల్ల గుల్లాలు
- మరి గ్లాస్ ఎవరి చేతికి వచ్చెనో?

100 శాతం స్ట్రైక్ రేటుతో విజయం సాధించాం. మమ్మల్ని ఎవరు రా ఆపేది అంటూ కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా జనసేన అధినేత, ప్రభుత్వంలో మంత్రులుగా మరి కొంతమంది సైనికులు కొలువు తీరారు. అయితే నామినేటెడ్ పోస్టుల విషయంలో మాత్రం జనసేన పార్టీ నాయకులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. గత రెండు పర్యాయాలు విడుదల చేసిన నామినేటెడ్ పోస్టుల్లో అన్నమయ్య జిల్లాలో ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదని, కనీసం మూడవ జాబితాలోనైనా అన్నమయ్య జిల్లాలో తమ చేతికి గ్లాసు వస్తుందని పలువురు జనసేన నాయకులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** 21కి 21 గెలిచినా కూటమిలో భాగస్వామ్యమైనా , పెత్తనంలో మాత్రం వారిది సినిమాలో సైడ్ క్యారెక్టర్ పరిస్థితి లా తయారైందని పలువురు జనసేన కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే అన్నమయ్య జిల్లాలో రైల్వే కోడూరు నియోజకవర్గంలో జనసేన పోటీ చేసి గెలుపొందింది. మిగిలిన నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీకి మద్దతు అందించింది. అయితే నామినేటెడ్ పోస్టుల్లో మాత్రం జనసేన పార్టీకి చెప్పుకోదగ్గ పరిస్థితి అన్నమయ్య జిల్లాలో లేదని పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులకు గానీ, కష్టపడుతున్న కార్యకర్తలకు కానీ ఎటువంటి భరోసా లభించడం లేదని, కూటమిలో భాగంగా ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యాము కానీ క్రింది స్థాయిలో మాత్రం జనసేనకు లభించాల్సిన గౌరవం లభించలేదని పలువురు జనసైనికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టినప్పటి నుండి నేటి వరకు అనేక మంది నాయకులు జనసేనలో పనిచేస్తున్నారు. వారితోపాటు అనేకమంది కార్యకర్తలు కూడా జనసేన పార్టీ కోసం నిరంతరం శ్రమించారు. అయితే ప్రస్తుతం నామినేటెడ్ పోస్టులు మూడవ జాబితా అతి త్వరలో విడుదలవుతున్న సందర్భంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో జనసేన నాయకులు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవి కోసం గట్టిగానే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. దీనికి తోడు అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, రాయచోటి, మదనపల్లి ప్రాంతాలలో కూడా మూడవ జాబితాలో తమ పేరు ఉంటుందని ఆశగా కొందరు నాయకులు ఎదురుచూస్తున్నారు. అయితే వారి ఆశలు ఫలించి వారి చేతికి గ్లాసు వచ్చినంత వరకు నమ్మకం లేదనేది జరుగుతున్న పరిస్థితులను చూస్తే అర్థమవుతుంది.ఎరి కూటమిలో భాగంగా తెలుగు దేశం, బిజెపి, జనసేన పార్టీలో భాగస్వాములుగా ఉండడంతో నా మీద పోస్టుల్లో కూడా మూడో విడతల్లోఅన్నమయ్యజిల్లాలోనిజనసేన నాయకులకు గుర్తింపు లభిస్తుందో లేదో వేచి చూడాలి.

**హంగామా పెత్తనం అంతా వారిదే :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నడుస్తున్న పట్టణంలో మాత్రం అంతా టిడిపి నాయకులది మాత్రమే చాలామంది అవుతుందని పలువురు జనసేన నాయకులు లోలోపల మదన పడిపోతున్నారు. గడిచిన రెండుసార్లు నామినేటెడ్ పోస్టుల్లో

మిగతా 2లో

## రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చేందుకు కలెక్టర్ల కృషి కీలకం

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- 3వ కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చేందుకు కలెక్టర్ల కృషి కీలకమని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 3వ కలెక్టర్ల సదస్సులో అన్ని జిల్లాల కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో 3వ కలెక్టర్ల సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, వాట్సాప్ ద్వారా ప్రజలకు సేవలు, పిజిఆర్ఎస్ ద్వారా వచ్చే అర్జీల పరిష్కారం, ఆర్ టి జి ఎస్, వ్యవసాయం, ఉద్యానవనం,

మిగతా 2లో



## పేరు గొప్ప...ఊరు దిబ్బ

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** పేరు గొప్ప ఊరు దిబ్బ అనే సామెతకు ప్రత్యక్ష సాక్ష్యం కావాలంటే రైల్వే కోడూరు నియోజవర్గం పుల్లంపేట మండల కేంద్రాన్ని ఉదాహరణగా చూపవచ్చు. ఎందుకంటే రాష్ట్రంలో చాలామందికి పుల్లంపేట మండలం పేరు తెలుసు. గొప్ప గొప్ప నాయకులు ఈ మండలం నుంచి రాజకీయాలు చేశారు. అలాగే ఎన్నికలు వస్తే చాలు పుల్లంపేట మా గుండెకాయ, మా మెడకాయ, అంటూ ఏదేదో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పుల్లంపేట మండలంలో మేము అది చేస్తాం,ఇది చేస్తామంటూ రాజకీయ మాయల మరాఠీల మాటలు నమ్మి ప్రజలు మాత్రం నిలువునా మోసపోతున్నారు. ఎందుకంటే మండల కేంద్రంలో ఉండాల్సిన




- అభివృద్ధి జాడ లేని పుల్లంపేట
- వారు పడగొడతారు,, వీరు తిరిగి కట్టుకుంటారు
- రాజకీయ ఆలోచనలు తప్ప అభివృద్ధి మాటే ఎత్తని నాయకులు

మిగతా 2లో

# జనసేన ఆశలు నెరవేరేనా...!

అన్నమయ్య జిల్లాలో ఎటువంటి ప్రాధాన్యం లేకపోవడం, టిడిపి కేవలం రైల్వే కోడూరు నియోజవర్గంలోనే నామినేటెడ్ పోస్టులు కేటాయించడం తో ఇప్పుడు అన్నమయ్య జిల్లాలో జనసేన వంతు వస్తుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. వరైల్వే కోడూరు నియోజవర్గంలో జనసేన పార్టీ గెలిచి ఉండడంతో అక్కడి నుండి చాలా మంది నాయకులు నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్నారు. ప్రస్తుతం దేవదాయ బోర్డు సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు విడుదల చేస్తామని చెప్తుండడంతో ఇందులో స్థానం సంపాదించుకునేందుకు ఇప్పటికే అమరావతిలో నాయకుల వద్ద ప్రదక్షిణాలు చేస్తూ అష్ట కష్టాలు పడుతున్నారు. అలాగే మదనపల్లి, రాజంపేట ప్రాంతంలో కూడా జనసేన నాయకులకు కొదవలేదు. వారు కూడా చాలా రోజుల నుండి జనసేన పార్టీ కోసం కార్యక్రమాలు నిర్వహించి ఉండడం, ప్రభుత్వంలో జనసేన భాగస్వామ్యం కావడంతో ఏదైనా పదవి దక్కించుకొని హోదా అనుభవించవచ్చని పలువురు నాయకులు భారీగానే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని వినికిడి. అయితే ప్రభుత్వంలో భాగస్వాములు అయినా అన్నమయ్య జిల్లాలో మాత్రం జనసేన లో గుర్తింపు పొంది ఎవరు అదృష్టం దక్కించుకుంటారని పలువురు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి చూడాలి అన్నమయ్య జిల్లాలో నామినేటెడ్ పోస్టుల్లో గ్లాసు ఎవరి చేతికి వస్తుందో

# మూడవ తేదీకి ఖరారైన బలిజపల్లి గంగమ్మ జాతర

(మొదటి పేజీ తరువాయి)

దర్శనం చేసుకుంటూ ఉంటారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది కూడా గంగమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కమిటీ నిర్వాహకులు అనేక మార్లు చర్చలు జరిపారు. ఆ చర్చలో భాగంగా సోమవారం రాత్రి బలిజిపల్లి, తుమ్మల అగ్రహారం, నారపురెడ్డిపల్లి గ్రామ పెద్దలతో చర్చలు జరిపి వచ్చే నెల మూడో తేదీకి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తేదీని ఖరారు చేశారు. జాతరకు అంకురార్పణగా జరిగే పోతు ఊరేగింపు ఈ నెల 30వ తేదీ అనగా ఆదివారం ఉగాది పర్వదినం నాడు గంగమ్మ జాతరకు అంకురార్పణ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఆ తర్వాత వచ్చే వారం గురువారం నాడు గంగమ్మ తల్లి జాతరను నిర్వహించేందుకు నిర్ణయించారు. ఎంతో నిష్టతో, భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేసి కోరికలు కోరుకుంటే కచ్చితంగా జరుగుతాయన్నది రాజంపేట మండలంలోనే కాక ఇతర మండలాల వారి కి అమ్మవారి పై ఉన్న నమ్మకం. ఈ కోవలోనే ప్రతి గురువారం, ఆదివారం బలిజపల్లి గంగమ్మ ఆలయం వద్ద ఓ చిన్నపాటి జాతర వలె భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. చాందిని బండ్లు మొక్కుబడులు చెల్లించుకునేవారు అధికం గా వస్తుంటారు. అలాంటిది ఏడాదిలో ఒకసారి జరిగే జాతర సమయంలో ఓ చిన్నపాటి కుంభమేళ మాదిరి జాతరకు ప్రజలు తండోపతండాలుగా తరలివస్తుంటారు. ఏడాదిజాతరనుఅత్యంతఘనంగా, వైభవపేతంగా నిర్వహించేందుకు కమిటీ నిర్వాహకులు చర్చలలో నిర్ణయిం చుకున్నారు.





రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ : అన్నమయ్య జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని , అభివృద్ధికి కృషి చెయ్యాలని నాగోతు రమేష్ నాయుడు కోరారు గత ప్రభుత్వం తాళ్లపాకను నిర్లక్ష్యం చెశారని , ఉత్సవాలను తూతూ మంత్రంగా జరిపారని , అన్నమయ్య కు హుండీలో హక్కు ఉన్నప్పటికీ కనీసం ఒక్క శాతం కూడా ఖర్చు పెట్టి అభివృద్ధి చెయ్యలేదని ఈ ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని కోరగా అందుకు ఛైర్మెన్ సమ్మతించారు.సుముఖత వ్యక్తం చేశారు.

# రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చేందుకు కలెక్టర్ల కృషి కీలకం

(మొదటి పేజీ తరువాయి)

పశుసంవర్ధకం, గ్రామీణ నీటి సరఫరా, పౌరసరఫరాల శాఖ, మున్సిపల్ పరిపాలన, పంచాయితీ రాజ్, అటవీ శాఖ, శాంతి భద్రతలు తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సదస్సుకు వెలగపూడి సచివాలయంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మరియు అన్ని శాఖలు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు ఆశయాలు మరియు వారి సమస్యల పరిష్కారం దిశగా శక్తివంతమైన డెలివరీ మెకానిజం తో జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అట్టడుగు స్థాయి ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2047 కల్లా భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో మొదటి స్థానంలో ఉండాలన్నారు. త్వరలోనే డీఎస్సీ మెగా నోటిఫికేషన్ ప్రభుత్వం ఇస్తుందని డీఎస్సీ పరీక్షను అత్యంత పారదర్శకంగా ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత కలెక్టర్ల మీద ఉంటుందని పేర్కొన్నారు. సంక్షేమం అభివృద్ధి స్వపరిపాలన అనే మూల స్తంభాల పైన సుపరిపాలన ఆధారపడి ఉంటుందని పేదరిక నిర్మూలనకు సంక్షేమ కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా ప్రతి పౌరుడి చేతిలో ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తాయని దీనిపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవలపై సంతృప్తి స్థాయి పెరిగేందుకు కృషి చేయాలని పీపుల్ పర్సెప్షన్ మరింత మెరుగవాలని పేర్కొన్నారు. వేసవికాలంలో మంచినీటి సమస్య ఏర్పడ కూడదని తగినన్ని ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జనాభాను పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆ దిశగా ప్రతి ఒక్కరు ఆలోచించాలని పేర్కొన్నారు. పి 4 పథకం ముఖ్య ఉద్దేశం ఆర్థిక పిరమిడ్ లో ఉన్నత స్థాయిలో ఉన్న వారు కిందిస్థాయి ప్రజలకు ఆపర్ణ హస్తాన్ని అందివ్వడమేనని ఉన్నత స్థానంలో ఉన్న వారందరూ ఆ స్థానంలో ఉండడానికి కారణం చుట్టూ ఉన్న ప్రజలేనని వారికి తిరిగి ఇవ్వాల్సిన అవసరం ఉందని సూచించారు. అనంతరం, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జిల్లా స్థాయి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేసిన దిశ నిర్దేశం మేరకు జిల్లా అధికారులందరూ కార్యాచరణను రూపొందించుకొని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేరు గొప్ప...ఊరు దిబ్బ

(మొదటి పేజీ తరువాయి)

ఎటువంటి సదుపాయాలు పుల్లంపేట మండల కేంద్రంలో ఉండవు. కేవలం మండల కేంద్రంలో ఉండవలసిన పోలీస్ స్టేషన్, ప్రభుత్వ కార్యాలయాలు తప్ప ఇక్కడ ఇంక ఏమి ఉండవు. రైల్వే స్టేషన్ ఉంటుంది కానీ రైళ్లు ఆగవు, బస్టాండ్ ఉంటుంది కానీ ఆ బస్టాండ్ లో ప్రయాణికులు కూర్చుంటే పరిస్థితి లేదు. ఇక బైపాస్ జాతీయ రహదారి నందు ప్రయాణికులు నిలిచి ఉండేందుకు కనీసం బస్ షెల్టర్ కూడా లేదు. అలాగే మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు ను చూస్తే మాత్రం ఎక్కడో కూరగాయల మార్కెట్లో తిరుగుతున్నట్లు కనిపిస్తుంది. దీనికి తోడు ఎక్కడపడితే అక్కడ రోడ్డున ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేయడం, రోడ్లపైనే వాహనాలు నిలుపుదల చేయడం తో కనీసం బస్సులు ఇతర వాహనాలు వెళ్లేందుకు కూడా ఇబ్బంది పడవలసిన పరిస్థితి పుల్లంపేట మండల కేంద్రంలో ఏర్పడింది. మరి రైల్వే కోడూరు, చిట్వేలి, ఓబులవారిపల్లి, పెనగలూరు మండలాల్లో మాదిరిగా పుల్లంపేట అభివృద్ధికి నిధులు తెచ్చే నాయకుడు లేడా లేదా ఓట్ల కోసం డబ్బులు ఇస్తున్నాం పుల్లంపేట ప్రజలు ఎలా పోతే మాకేమని నాయకులు అనుకుంటున్నారో తెలియదు కానీ మొత్తానికి మండల కేంద్రాన్ని చూస్తే మాత్రం దీనికంటే మారుమూల గ్రామాలే బాగున్నాయంటూ మాట్లాడే పరిస్థితి ఏర్పడింది. మరి రైల్వే కోడూరు నియోజకవర్గం లో వందల కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని గతంలో చెప్పిన నాయకులు, ప్రస్తుతం చెప్తున్నా నాయకులు మరి ఏమి అభివృద్ధి చేస్తున్నారో ఎవరికీ అంతు పట్టడం లేదు. మండల కేంద్రంలో కనీసం ఒక వాటర్ ట్యాంక్ కూడా లేకపోవడం, గతంలో నిర్మించిన వాటర్ ట్యాంక్ మనుగడలో లేకపోవడం చూస్తుంటే పాలకులకు పుల్లంపేటపై ఎంత ప్రేమ ఉందో ఇట్టే అర్థమవుతుంది. అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజ్ కానీ, డిగ్రీ కాలేజ్ కానీ లేకపోవడం చూస్తుంటే మరి ఇతర మండలాలకు అభయ హస్తమిస్తున్న నాయకులు పుల్లంపేట కు ఎందుకు అభయ హస్తం ఇవ్వడం లేదని, మరి ఇక్కడ ప్రజలకు అభివృద్ధి అవసరం లేదా లేక నాయకులకు చేతకాదా అర్థం కావడం లేదు కానీ ఒకప్పుడు ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్న పుల్లంపేట మండలం నేడు నాయకుల నిర్లక్ష్యానికి, స్వార్థానికి ఉనికి కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. మరి ఒక్క నాయకుడైన పుల్లంపేట ను పట్టించుకుని కనీసం ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కోసం, విద్యార్థులు సుదూర ప్రాంతాలకు పోకుండా వారికి కావాల్సిన కాలేజీలు, నీటి సమస్య రాకుండా ట్యాంకులు, ప్రయాణికులకు బస్సు షెల్టర్లు కల్పించి, ప్రధాన రహదారిని విస్తరిస్తే కనీసం ప్రజలైన ప్రశాంతంగా తిరిగే అవకాశం ఉంటుందని పలువురు తెలియజేస్తున్నారు.

# అన్నమయ్య ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**టిటిడి చైర్మన్‌కు తాళ్లపాక గ్రామస్తులు వినతి**



**రాజంపేట,మేజర్ న్యూస్:** పద కవితా పితామహుడు అన్నమాచార్యుల జయంతి, వర్ధంతి ఉత్సవాలతో పాటు అన్నమాచార్యులు ఆరాధ్య దైవాలైన చెన్నకేశవ ,సిద్దేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక గ్రామంలో ప్రతి ఏటా ఘనంగా నిర్వహించాలని కోరుతూ ఈరోజు తాళ్లపాక గ్రామస్తులు అయినటువంటి జవ్వాజి అదృష్టదీపుడు, జవ్వాజి మోహనరావు , జవ్వాజి నారాయణ రాజంపేటకు చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు నాగోతు రమేష్ నాయుడులు తిరుమలలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. 2008లో తాళ్లపాక ముఖ ద్వారం వద్ద అన్నమయ్య 108 అడుగుల విగ్రహాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్మించి ఆ ఏడాది అన్నమయ్య 6 00 జయంతి ప్రారంభోత్సవ ఉత్సవాలను అత్యంత వైభవపేతంగా నిర్వహించారని చెప్పారు. ఆ ఉత్సవాలు విజయ వంతం కావడంతో తిరుమలలో టీటీడీ పాలక మండలి ఇతర టిటిడి అధికారులు విజయోత్సవ సభను నిర్వహించి ప్రతి ఏటా అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక గ్రామంలో పెద్ద ఎత్తున ఇదేవిధంగా అన్నమయ్య జయంతి, వర్ధంతి ఉత్సవాలతో పాటు చెన్నకేశవ, సిద్దేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తామని హామీ కూడా ఇచ్చారన్నారు. తర్వాత తాళ్లపాక వైపు టీటీడీ అధికారులు కన్నెత్తి కూడా చూడకుండా విస్మరించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో టీటీడీ చైర్మన్ గా బి ఆర్ నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి తాళ్లపాకకు ఒక మంచి రోజులు వచ్చాయని తాళ్లపాక గ్రామస్తులు ఆశా భావం వ్యక్తం చేశారని టిటిడి చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. తాళ్లపాక గ్రామంలోని అన్నమయ్య నడి యాడిన చెరువులను సుందరీ కరణ చేసి ఒక చెరువులో అన్నమయ్య కూర్చొని సంకీర్తనలు రాస్తున్నట్లుగా ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చైర్మన్ కు విన్నవించారు. తాళ్లపాకలో శిథిలావస్థకు చేరిన అన్నమయ్య ధ్యాన మందిరాన్ని తొలగించి నూతనంగా ధ్యాన మందిరాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నమాచార్యుల వారు మొట్ట మొదటిగా హుండీని ఏర్పాటు చేశారని. ఆ హుండీ ద్వారా ప్రతిరోజు స్వామివారికిఐదుకోట్లరూపాయలుఆదాయంవస్తుందని..ఆ ఆదాయం లోఒక్క శాతం ఆదాయాన్ని అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక అభివృద్ధికి ఉత్సవాలకు ఖర్చు చేస్తే తాళ్లపాక ఎంతో అభివృద్ధి చెందు తుందని విన్నవించారు.ఇందుకు టిటిడి చైర్మన్ విఆర్ నాయుడు సానుకూలంగా స్పందించి ఈనెల 5వ తేదీ తాను ఒంటిమిట్టకు వస్తున్నానని ఆ సమయంలో తాళ్లపాక గ్రామాన్ని సందర్శించి అక్కడ చేపట్టవలసిన అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించి తాళ్లపాక అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తాళ్లపాక గ్రామస్తులు మీడియాకు తెలిపారు.

# నవోదయ ప్రవేశ పరీక్షలో శ్రీ భువన విద్యాలయం విద్యార్థుల విజయం





**పీలేరు మేజర్ న్యూస్ :** జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశానికి నిర్వహించిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష (2025) ఫలితాలను నవోదయ విద్యాలయ సమితి తాజాగా విడుదల చేసింది. జనవరి 18, 2025న ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించబడింది. ఈ పరీక్షలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన వలసపల్లి, మదనపల్లి మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 80 ఖాళీలకు గాను పీలేరు, శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు వి.శ్రీదేవి, బి.అజయ్, వి.సుహాన తసీన్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీ భువన విద్యాలయం కరస్పాండెంట్ ఉమా రమాదేవి, ప్రిన్సిపాల్ గుణ లక్ష్మి మాట్లాడుతూ, "మా పాఠశాలలో ఐదవ తరగతి చదివిన విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షకు శిక్షణ తీసుకుని ఈ ఘనత సాధించడం ఎంతో సంతోషంగా ఉంది. వారు జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశం పొందినందుకు గర్విస్తున్నాం," అని పేర్కొన్నారు. అలాగే, ఈ విజయానికి తోడ్పడిన పాఠశాల బోధన సిబ్బందికి ఆమె ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఎంపికైన విద్యార్థుల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరింత మంది విద్యార్థులు ఇలాంటి ఘనత సాధించాలని ఆకాంక్షించారు.

# జోరుగా మాస్ కాపీయింగ్, కట్టడి చేయలేని అధికారులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు లోని పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద జోరుగా మాస్ కాపీయింగ్ జరుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. రైల్వే కోడూరు లోని ప్రైవేట్ పాఠశాలలు ఎక్కువైనందున ఆ పాఠశాలల విద్యార్థులు తమ పాఠశాల గుర్తింపు కొరకు చేతికి రెడ్ కలర్ రిబ్బన్ కట్టుకొని వస్తున్నారని వారు ఆరోపించారు. వారి పట్ల ఇన్విజిలేటర్లు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నా పట్టించుకునే నాథుడే కరువైనారని స్థానికుల విమర్శలు వెలువెత్తుతున్నాయి. చదివిన వారికి చదవని వారికి ఈ విధంగా చేస్తే తేడా ఏముందని స్థానికులు గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు మాస్ కాపీయింగ్ పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం చేయాలి





**పుల్లంపేట ,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలంలో అనంత సముద్రం రైతు సేవా కేంద్రం ఎ. పుత్తనవారిపల్లి లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా పకృతి వ్యవసాయం చేయాలి రైతు సేవా కేంద్రం ద్వారా రైతులకు కావాల్సిన పనిముట్లను తీసుకోవడానికి సంబంధిత రైతు సేవా కేంద్రాలను సందర్శించవలసిందిగా కోరడమైనది. రైతు గుర్తింపు కార్డుకు కచ్చితంగా రైతు సేవా కేంద్ర సిబ్బంది ద్వారా చేయించుకోవాలని వివరించడం జరిగింది. పకృతి వ్యవసాయ ఇంచార్జి పి. మస్తాన్ మాట్లాడుతూ ప్రతి రైతు ఎక్కువ మోతాదులో పురుగు మందులు పంట పొలాల్లో వాడడం వలన ఆరోగ్యపరంగా మరియు ఆహారం తినడం వలన చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి కనుక మీరందరూ పకృతి వ్యవసాయంలో పండించి కూరగాయలు, ఆకుకూరలు తినడం వలన ఆరోగ్యం గా ఉండడం జరుగుతుంది. ఘన జీవామృతం, ద్రవా జీవామృతం , నీమాస్త్రం పొలాల్లో వాడడం వలన అధిక దిగుబడి రావడం జరుగుతుంది. మహిళా సంఘంలోని సభ్యురాలు అందరూ కూడా వారి ఇంటి ఆవరణంలో పెరడు తోటలో వేసుకోవడం వలన వారింటికి సరిపడా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది లక్ష్మీదేవి మరియుప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది.

# క్యాన్సర్ బాధితుల పట్ల మహిళ,చిన్నారి దాతృత్వం

– తల్లిదండ్రులు రక్తదాతలు,కూతురు కేశాల దాత




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి ముఖ్య కేంద్రంగా రక్తదానం,ఫుడ్ బ్యాంక్స్,శానిటరి ప్యాడ్ బ్యాంక్స్,బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలతోపాటు క్యాన్సర్ బాధితులకు మానసికంగా అయిన తోడుగా నిలవాలనే గొప్ప ఆశయంతో హెల్పింగ్ మైండ్స్ హెయిర్ డొనేషన్ కార్యక్రమంలో భాగంగా మదనపల్లెకు చెందిన ఉషా రాణితోపాటు రమేష్ రాయల్ అండ్ మాలతి దంపతుల కుమార్తె అఖిరా రాయల్ హెల్పింగ్ మైండ్స్ కార్యాలయానికి విచ్చేసి క్యాన్సర్ బాధితుల కోసం కేశాలు దానం చేసి ఆదర్శంగా నిలిచారు. కేశాలు దానం చేసిన ఉషా రాణి అండ్ అఖిరాలకు ప్రశంస పత్రాలతోపాటు పూలమొక్కలు బహుకరించి హెల్పింగ్ మైండ్స్ బృందం అభినందించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ కేశాల దానంలో ఇప్పటికి 70 మంది కేశాలు దానం చేశారని,కేశాలు దానం చేస్తున్న మహిళలు,చిన్నారులు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని,అఖిరా తల్లిదండ్రులు రక్తదాతలుగా ఉండటం విశేషమని పేర్కొన్నారు. కేశాలు దానం చేసిన అఖిరా మాట్లాడుతూ కేశాలు దానం చేయడానికి తమ తల్లిదండ్రులు ఎంతోగానో ప్రోత్సహంఅందించారని ప్రతిఒక్కరు సేవా కార్యక్రమాల్లో ముందు ఉండాలని పేర్కొన్నారు. తమ కుమార్తె దాతృత్వం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు బషీర్, కిరణ్,హర్ష, స్టూడియో 11 ఖాజా,వేదిక్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పల్లం తాతయ్య



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** భారతీయ అంబేద్కర్ సేన నూతన రాష్ట్ర కమిటీని గుంటూరు వేదికగా హొటల్ సింధూరిలో భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో బాస్ కేంద్ర కమిటీ ప్రతినిధులు దుర్గం సుబ్బారావు, కె. వి రమణ పర్యవేక్షణలో బాస్ రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. అందులో భాగంగా భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పల్లం తాతయ్య ను భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ప్రకటించారు. అనంతరం భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పల్లం తాతయ్య మాట్లాడుతూ రాష్ట్ర నూతన కమిటీలో నన్ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగాఎన్నికచేసిన బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు. గత 20 సంవత్స రాలుగా సామాజిక ఉద్యమాలల్లో పని చేస్తూ బాస్ సంస్థ పురోగభివృద్ధికి నేను చేసిన సేవలను గుర్తించి నాకు బాస్ రాష్ట్ర కమిటీలో సముచిత స్థానం కల్పించడంతో నాపై మరింత బాధ్యత పెరిగిందని,ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించిబహుజనవర్గాలప్రజలను రాజ్యాధికారం వైపు పయనించే దిశగా అడుగులు వేసి బాస్ సంస్థను బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# కూటమి ప్రభుత్వంపై ఉద్యోగ సంఘాలు హర్షం



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** పెండింగ్లో ఉన్న బకాయిలు చెల్లింపునకు రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లింపు చర్యలు చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు మండల కేంద్రమైన సిద్ధవటంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సిద్ధవటం తాలూకా యూనిట్ అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీరని అన్యాయం చేశారని జిపిఎఫ్ డబ్బులు కూడా ఇతర లావాదేవీలకు వాడుకొని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీరని అన్యాయం చేశారనిరాష్ట్రముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులపట్ల చెప్పిన వాగ్దానం ప్రకారం ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలకే మొదటి విడతగా 1033/ కోట్ల రూపాయలు ఉద్యోగస్తుల ఖాతాలో జమ చేయడం జరిగిందని రెండవ విడతగా ప్రస్తుతం 6200/ కోట్ల రూపాయలు ఉద్యోగుల ఖాతాలో జమ చేయడం జరిగిందని జిపిఎఫ్ ఏపీజిఎల్ సిపిఎస్ సంబంధించి ప్రతి ఉద్యోగికి న్యాయం జరుగుతుందని దీంతో ఉద్యోగులు పెన్షనర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారని ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఉద్యోగస్తులకు న్యాయం జరుగుతుంది అనిఉద్యోగ సంఘాల తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు

# టెంపో వాహనం బోల్తాపడి ఒక వ్యక్తి మృతి

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** టెంపో వాహనం బోల్తాపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బి.కొత్తకోట మండలంలో చోటు చేసుకుంది. టేకులపెంట సమీపంలో ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఘటనా స్థలంలోనే వ్యక్తి మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సింహాచలం (40)గా గుర్తించారు. కర్ణాటక రాష్ట్రం,రాయలపాడుకు మిద్దె మోల్డింగ్ పనులు చేయడానికి చలిమామిడి నుండి నలుగురితో కలిసి వెళ్తుండగా టేకులపెంట సమీపంలోని డొక్కల వంక దగ్గర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




# ఈ ప్రాంతం కంపు బాబోయ్ కంపు

- ఇళ్ల మధ్యలో పశువుల పాక - వ్యర్థాలు ఇండ్ల స్థలాల్లోకి వదులుతున్న పశువుల యజమానీ
- పంచాయతీ కార్యదర్శి వినతి పత్రం అందజేత - సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నా కార్యదర్శి
- వారి హద్దుల్లో కాకుండా పక్కవారి స్థలాల్లోకి దారి మళ్లింపు - దుర్వాసనతో నివాసం ఉండలేక పోతున్నామని స్థానికుల ఆవేదన



నివాసిత ప్రాంతాల్లో పశువుల వ్యర్థాలు (ఫైల్ ఫోటో)

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం పరిధిలోని నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ నందు గల మనోరంజన్ నగర్ ప్రాంత ప్రజలు మంగళవారం పంచాయతీ కార్యదర్శి సురేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము నివాసం ఉంటున్న ప్రాంతంలో శ్రీనివాసులు అనే వ్యక్తి సుమారు 60 కి పైగా ఎనుముల ఆవులు తో పాగా వేసి ఉన్నాడని పశువులు విసర్జించిన వ్యర్థాలను తన స్థలంలో లేకుండా పక్కవారి స్థలాల్లోనికి దారి మళ్ళి ఇస్తున్నాడని అక్కడ ప్రజలు తెలిపారు అతని దగ్గరికి వెళ్లి నీ స్థలంలోనే గొయ్య తీసి ఆ వ్యర్థాలను అందులోని వదల వచ్చు కదా అడిగితే చెప్పడానికి మీరెవరు నాకు నచ్చిన చోటికి వదులు కుంటాను మీరు ఎవరికి చెబుతారు వెళ్లి చెప్పండి అంటూ స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వారు పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. తన స్థలం కు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి ఆ వ్యర్థాలను మా గృహాల వద్దకు రాకుండా చూడాలని కోరారు. పశువుల పాక ను ప్రతి రోజు అతను నీళ్లతో శుభ్రం చేసి ఆ నీళ్లను వేరే వాళ్ళ ఇళ్ల వద్ద వదలడం ఎంతవరకు సమంజసమని అక్కడ నివసించే ప్రజలు అంటున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి సమాధానం ఇస్తూ ఎవరైతే నివాసిత ప్రాంతాల్లో ప్రజలను ఇబ్బంది కలిగిస్తున్నారు అటువంటి వారిపై తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మొదట వారికి కార్యాలయం నుండి నోటీసులు పంపించి సమాధానం తీసుకున్న తర్వాత దీనిపై తప్పకుండా ప్రజలకు ఆమోదయోగ్యమైన సమాధానాన్ని ఇస్తానని అన్నారు. ఆ ప్రాంతంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకునేందుకు వెంటనే కార్యచరణ అమలవుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు.



పంచాయతీ కార్యదర్శి వినతి పత్రం ఇస్తున్న ప్రజలు

# శ్రీ మహేశ్వరి మల్లాలమ్మ దేవస్థానం వార్షికోత్సవానికి ప్రసాద్ బాబుకు ఆహ్వానం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మాసాపేట సుగవాసి రాజారామ్ హైస్కూల్ ప్రక్కన వెలిసిన శ్రీ మహేశ్వరి మల్లాలమ్మ దేవస్థానం వార్షికోత్సవం శుక్రవారం జరగనుంది. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి విచ్చేయ వలసిందిగా రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబుని మంగళవారం రోజు రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా మేదర వెంకటేశ్వర్లు మరియు సంఘం సభ్యులుకలిసి వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను ప్రసాద్ బాబుకి అందజేసి ఆహ్వానించారు

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలానికి కొత్తగా పుల్లంపేట ఎస్. ఐ. మోహన్ గౌడ్ ను ఇన్చార్జి ఎస్. ఐ. అదనపు భాద్యతలు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మంగళవారం నందలూరు పోలీస్ స్టేషన్‌కి రావడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మండలంలో సాంఘిక కార్యక్రమాలకు స్వస్తి పలకాలని అలా కాదని ఎవరైనా బెట్టింగ్లు, కోడిపందాలు, ఆన్లైన్ గేమ్స్‌లో బెట్టింగ్లు పెట్టడం వంటివి చేయరాదని ఈ సందర్భంగా తెలిపారు. మండలం శాంతి భద్రతలకు అగాంతం కలుగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని అలాగే ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని ఆయన ప్రజలకు తెలియ జేశారు. సమస్య ఏదైనా నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. యువత ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ పై మోజుతో తమ జీవితాలను పన్నంగా పెడుతున్నారని ప్రతిరోజు ఈ విషయాలను మనం చూస్తున్నాము . మండలంలోని అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరిస్తూ తమ భద్రతకు పునాదులు వేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ సుబ్బరాయుడు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై మోహన్ గౌడ్.

# సీఎం చంద్రబాబు ప్రకటనతో విద్యార్థులు,రైతుల్లో వెల్లివిరిసిన ఆనందం

– టిడిపి నాయకులు నాగూర్ వలి హర్షం





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కూటమి సర్కార్ దిగ్విజయంగా ముందుకు సాగుతోందని మదనపల్లె పట్టణానికి చెందిన టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పెన్షన్ పెంపు,ఉచిత గ్యాస్ సిలిండర్లు,అన్న క్యాంటీన్ వంటి పథకాలను అమలు చేసి కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచిందన్నారు. అదేవిధంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మే,2025లో తల్లికి వందనం కింద ఇంటిలో చదువుకునే ప్రతి విద్యార్థికి రూ.15 వేలు,అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.20 వేలు నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేస్తామని ప్రకటన జారీ చేయడం అటు రైతులు,ఇటు విద్యార్థుల తల్లిదండ్రులలో ఆనందం వెల్లివిరిసిందన్నారు. సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీ మంత్రి నారా లోకేష్ బాబులు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని,అదే తరహాలో మదనపల్లె నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా నిర్విరామ కృషి చేస్తున్నారని కొనియాడారు.

# జాతీయస్థాయిలో ఆన్లైన్ పరీక్షలలో టాపర్లుగా నిలిచిన మిట్స్ విద్యార్థులు

– సర్టిఫికెట్స్,నగదు బహుమతులు ప్రదానం





**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు 445 మంది అధ్యాపకులు మరియు విద్యార్థులకు జాతీయస్థాయిలో జరిగిన ఎన్.పీ.టి.ఈ.ఎల్ ఆన్లైన్ పరీక్షలలో టాపర్లుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. జనవరి నుండి ఏప్రిల్ మరియు జులై నుండి డిసెంబర్ 2024 సెషన్‌కు సంబంధించిన ఎన్.పీ.టి. ఈ.ఎల్ స్వయం సంయుక్తముగా నిర్వహి ంచిన ఈ ఆన్లైన్ పరీక్షలలో జాతీయస్థాయిలో 80 శాతంపైగా మార్కులతో టాపర్లుగా నిలిచినట్లు ఆయన అన్నారు. వీరి కృషి ఫలితంగా కళాశాలకు ఎఎఎ రేటింగ్ అందిందని తెలిపారు. ఎన్.పీ.టి.ఈ.ఎల్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఐ.ఐ.టిలు ఇతర సంస్థల్లో ఇంటర్న్‌షిప్‌లు ప్లేస్‌మెంట్‌లు కల్పిస్తున్నాయని, వాటిని సద్వినియోగించాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ తెలిపారు. ఎన్.పీ.టి.ఈ.ఎల్ఆన్లైన్‌పరీక్షలలో టాపర్లుగా నిలిచినఅధ్యాపకులు విద్యార్థులకు సర్టిఫికెట్స్ తోపాటు నగదు బహుమతులను అందజేశారు. ప్రతిభను కనపరిచిన అధ్యాపకులను విద్యా ర్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# రైతు విశిష్ట సంఖ్యను రైతులు నమోదు చేసుకోవాలి

వ్యవసాయ అధికారి సుధాకర్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** మండలంలోని వ్యవసాయ రైతులు రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ తెలిపారు. ఆయన సోమవారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ మండలంలో సుమారు 7 వేల మంది రైతులు ఉన్నారని, మూడు వేల ఆరు వందలు మంది రైతులకు రైతు విశిష్ట సంఖ్య నమోదు చేశామని ఆయన తెలిపారు. రైతు విశిష్ట సంఖ్య ద్వారా ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణ సదుపాయం సులభం అవుతుందన్నారు. ప్రతి ఒక రైతు, రైతు భరోసా కేంద్రానికి వెళ్లి తమ వివరాలు నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు.



# కబ్జాకు గురైన కాటమరాజు గుడి స్థలం

ప్రజా దర్బార్లో అర్జీ సమర్పించిన జనసేన నాయకులు రామా శ్రీనివాస్



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా టి సుండుపల్లి మండలం టి సుండుపల్లి గ్రామం చెన్నం శెట్టి పల్లి గ్రామస్తులు ప్రతి ఏటా సంక్రాతి పండుగ సందర్భంగా కనుమ రోజున ఆ ఊరి దగ్గరలో చిట్లకుప్ప వేసి పశువులు పండుగను అంగరంగ వైభవంగా ఎంతో ఘనంగా సుండుపల్లి తో పాటు వివిధ గ్రామాల నుండి పలు దూర ప్రాంతాల నుండి వేలాది మంది ప్రజలు అందరూ కలిసి జరుపుకుంటారు. ఎన్నో తరాల నుండి సర్వేనెంబర్ 2103/4 నందు0.45 సెంట్ల భూమిని ఆ గ్రామ ప్రజలు పశువులు పండగ కార్యక్రమానికి వినియోగించుకుంటారు. అయితే ఆ భూమి చుండుపల్లె టౌన్ కు చాలా దగ్గరగా ఉంది. ఇది చాలా విలువైన భూమి డాట్ లాండ్ ( చుక్కల భూమి) సర్వే నంబర్ 2103/4కు చెందిన య 0.40 సెంట్ల భూమిని కాజేయాలని ఉద్దేశ్యముగా అదే చిన్నంశెట్టిపల్లి గ్రామానికి చెందిన చిన్నంశెట్టి నారాయణ తండ్రి వెంకటప్ప, చెన్నం శెట్టి రామచంద్ర తండ్రి నారాయణ అనే ఇద్దరు వ్యక్తులు కలిసి ఆ గ్రామానికి చెందిన చదువురాని ఏపూరి నరసింహులు తండ్రి ఓబులేసు మరియు జంగిలి నరసింహులు అను ఇద్దరు వ్యక్తులు తీసుకొని పోయి తప్పుడు రిజిస్ట్రేషన్ తీసుకొని పోయి ప్రస్తుతం ఆ స్థలంలో పశువులు పండగ చేసుకోకుండా అడ్డుపడి ఆ భూమిని ఆక్రమించుకుని ఆ భూమి చుట్టూ ఇనుప కంచేవేసి వేసి య 0.40 సెంట్ల భూమిని కబ్జా చేసినారు. కావున విలువైన భూమిని కబ్జాదాల నుండి విముక్తి చేసి చెన్నై శెట్టిపల్లి గ్రామ రైతులకు మరియు భక్తులకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరికీ అదేవిధంగా తప్పుడు రిజిస్ట్రేషన్ రద్దుచేసి ఆ భూమిని గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ చేసుకొనుటకు చిట్లకుప్ప, కాటంరాజు, గుడికి అప్పజెప్పాలని మనవి చేసుకుంటున్నాము

## ప్రజాసమస్యలను తెలుసుకోవడానికే ప్రజా దర్బార్

- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యలను తెలుసు కోవడానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు.మంగళవారం ఉదయం తననివాసం వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయనకు పెద్దఎత్తున ప్రజలు వినతులు అందజేశారు.తాగునీటి సమస్యలు రెవెన్యూ సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ ఎమ్మెల్యేకి బాధితులు వినతి పత్రాలు అంద జేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభు త్వం ఏర్పాటు కావస్తున్నా గత వైసిపి పాలనలో పరిష్కారం కానీ ఎన్నో రెవెన్యూ సమస్యలు నేటికీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి గ్రామసభలు నిర్వహిం చిన కొందరు రెవిన్యూ అధికారుల అలసత్వంతో సమస్యలు నేటికీ పరిష్కారం కావడం లేదన్నారు.ప్రజా దర్బార్ నందు వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## కురబలకోట ఎంపీపీగా ఎం.జి.భూదేవి ప్రమాణస్వీకారం

- శుభాకాంక్షలు తెలిపిన వైసీపి నాయకులు, కార్యకర్తలు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డి ఆదేశాల కురబలకోట మండల ఎంపీపీగా ఎం.జి.భూదేవి స్థానిక ఎంపీడీవో గంగయ్య సమక్షంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.కురబలకోట ఎంపీపీ దస్తగిరి ఆరు నెలలపాటు ప్రభుత్వ కార్యక్రమాలకి అందుబాటులో ఉండనని సెలవు పెట్టడంతో ఎంపీపీగా ఎం.జి భూదేవిని ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి పేరుని ఖరారు చేయడంతో ఆమె ఈరోజు ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన ఎంపిపి భూదేవి మాట్లాడుతూ తనపై నమ్మకం తో ఎంపీపీగా నియమించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి,స్థానిక వైసిపి నాయకులు,అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అందరితో కలిసి పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు జి.మధుసూదన్ రెడ్డి,ఉమ్మడి చిత్తూరు జిల్లా బీఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ ముర్రా దామోదర్ రెడ్డి,నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు,ఎంపీటీసీ ఆనంద్ రెడ్డి,సర్పంచ్ ఈశ్వర్,ఎం.జి.సురేష్,ఆర్.సి ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని జాగ్రత్త వహించండి

వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించి తగు చర్యలు తీసుకోవాలని డాక్టర్ శ్రీవిద్య తెలియజేశారు మండలంలోని నిర్మలగిరి కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన 104 వైద్య సేవలో రోగులకు డాక్టర్ శ్రీవిద్యవేసవికాలంలోతీసుకోవాల్సిన జాగ్రత్త లపై సలహాలు సూచనలు అందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా మంచినీరు, కొబ్బరి బొండం, మజ్జిగ శీతల పానీయాలు ఎక్కువగా తీసుకో వాలని ఉదయం 6:00 నుండి 11 గంటల లోపుమీపనులుముగించుకొని వేసవికాలంలో జాగ్రత్తలు వహించాలని ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉంటే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాలని ప్రైవేటు వైద్యశాలకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పవన్ కళ్యాణ్, ఆరోగ్య కార్యకర్త కుల్షిద్ బేగం వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ముగిసిన రక్త పరీక్షలు

**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** వారసత్వంగా వచ్చే, ఎర్ర రక్త కణాల రుగ్మతను కనుగొనెందుకు చేసే రక్త పరీక్షలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రమేష్ రెడ్డి గిరిజన ప్రజలను కోరారు. మండలంలోని గూడరేవు పల్లి పంచాయతీ మర్రిమాకులపల్లి గిరిజన తాండాల్లో నిర్వహిస్తున్న సైకిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయు కార్యక్రమాల్లో డాక్టర్ తనిఖీ నిర్వహించి మెరుగైన సూచన సలహాలిచ్చారు. 0-40 సంవత్సరాల వయసులోపు ఉన్న అందరూ గిరిజనులకు, మీఇంటి వద్దనే వెను వెంటనే వ్యాధి నిర్ధారణ జరిగే ఈ పరీక్షలు చేయించు కోవాలని రక్త హీనత, కళ్ళు పసుపు రంగులో మారడం, తీవ్రమైన ఒళ్ళు, కీళ్ల నొప్పులు, అలసట, శ్వాస తీసుకోవడంలో కష్టం, గర్భధారణ సమస్యలు,తరచూ అంటువ్యాధు లతో బాధపడటం,సైకిల్‌సెల్ వ్యాధి లక్షణాలని,రక్త పరీక్షల్లో నిర్ధారణ అయ్యే వ్యాధి స్థాయిని బట్టి ఉన్నతస్థాయి చికిత్సలు వుంటాయని, 2045 సంవత్సరానికివ్యాధినిపూర్తిగా నిర్మూలిం చాలనేప్రభుత్వఆశయానికిఅందరూ సహరిం చాలనితలుపులప్రధానవైద్యాధికారిడా: రమేష్ రెడ్డిగిరిజనులకుగుర్తుచేశారు. హెల్త్ ఎడ్యుకే టర్ కొండయ్య, యంపిహెచ్ఇఓ శ్రీనివా సులు,ఏయన్‌యం.రెడ్డిబీ, కృష్ణమ్మ, సిహెచ్ ఓలావణ్య,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు



# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్దరణ హామీ అమలు చేయాలి




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** కార్మికుల సమస్యలు విస్మరిస్తే తిరుగుబాటు తప్పదు మాదరాజు గంగాధర్ ఏఐటీయూసీ అన్నమయ్యజిల్లా అధ్యక్షులు రైల్వేకోడూరు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పాండురంగ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవోకి సమస్యలపైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్ మరియు వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి జయరామ్‌ఎఐటియుసి నియోజవర్గ సహాయ కార్యదర్శి జయచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి తొమ్మిది నెలలు కావస్తున్నా భవణ నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 12 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగినా భవణ నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కార్మిక శాఖా మంత్రి చర్చించక పోవడం సిగ్గు చేటన్నారు. 2006 సంవత్సరంలో సంక్షేమ బోర్డు ప్రారంభమై 2019 తరువాత గత ప్రభుత్వం సంక్షేమ బోర్డులు నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. ఏపీలో కూటమి తరపున మేనిఫెస్టోలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని పెట్టడం జరిగినందున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లేబర్ డిపార్టుమెంటులో సంక్షేమ కార్డులు పొందిన 22 లక్షల మంది కార్మికులే కాకుండా కార్డులు పొందని కార్మికులు సుమారు 30 లక్షల మంది వెరసి 50 లక్షల మంది ఉన్నారన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పెండింగ్లో ఉన్న క్లైములకు నిధులు మంజూరు చేసి కార్మికులను ఆదుకొనుటకు తగు చర్యలు త్వరితగతిన చేపట్టాలన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని కార్మికులు



ఆర్థికముగా ఇబ్బందులు ఎదుర్కొంటూ వీధుల పాలయ్యారని, కార్మిక సంక్షేమ బోర్డును పటిష్టంగా అమలు చేసి పెండింగులో ఉన్న 40 వేల క్లైములు వెంటనే పరిష్కరించి ఆ తర్వాత క్లైములకు కూడా నిధులు మంజూరు చేసి, సంక్షేమ బోర్డును కాపాడి కార్మికులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రైల్వేకోడూరు వ్యవసాయ కార్మిక సంఘం, ఓబులవారిపల్లిమండలఅధ్యక్షుడుకార్యదర్శులు వెంకటరమణ, కోడూరుభవననిర్మాణ కార్మిక సంఘం నాయకులు భాస్కర, హరిబాబు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## 11 మందికి ఉచిత కంటి ఆపరేషన్స్



**రాజంపేట మేజర్‌న్యూస్:** అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో కొండూరు శరత్ కుమార్ రాజు ఆధ్వర్యంలో శనివారం శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా గత కొన్ని రోజులుగా కంటి ఆపరేషన్స్ జరుగుతున్నాయి. ఈ మధ్య 9 మందికి ఆపరేషన్స్ జరగగా ఇవాళ మరో 11 మందికి ఉచిత కంటి ఆపరేషన్ కొరకు తిరుపతి వాసన్ కంటి ఆసుపత్రికి శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ వాన్ లో చైర్మన్ కొండూరు శరత్ కుమార్ అధ్వర్యంలో పంపించడం జరిగింది. ఆ 11 మందితో పాటు గతవారం ఆపరేషన్స్ చేసిన వారికీ చెకప్ కోసం పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండూరు శరత్ కుమార్ రాజు, కన్వీనర్ అంజన రాజు మరియు శివ రామ రాజు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న భవనంపై నుంచి పడి యువకుడు మృతి



**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణం ఆర్‌ఎస్ రోడ్డులో మంగళవారం ప్రమాదవశాత్తు మూడంతస్తుల భవనం పైనుంచి పడి మల్లికార్జున (25) అనే భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందాడు. మూడవ అంతస్తులో భవన నిర్మాణ కార్యక్రమం చేస్తుండగా మల్లికార్జున అదుపుతప్పి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడు. హుటాహుటిన రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తంలించగా అప్పటికే వైద్యులు మృతి చెందినట్లుగా నిర్ధారించారు. రాజంపేట పట్టణ పోలీసులుదర్యాప్తుచేస్తున్నారు. మృతుడు మల్లికార్జునస్వగ్రామం ఒంగోలు కాగా, కూలి పని నిమిత్తంరాజంపేటలోనివాసం ఉంటున్నాడు.



## జాతీయ రహదారిపై ఆక్రమణలు తొలగించండి



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల పరిధిలోని 44వ ప్రధాన జాతీయ రహదారికి ఇరువైపులా ఫుట్ పాత్ పైన ఆక్రమణదారులు రేకుల షెడ్లను ఏర్పాటు చేసి అక్రమంగా బాడుగులు వసూలు చేస్తూ దందా సాధిస్తున్నారు. తోపుడుబండ్ల పై జీవన ఉపాధి కోసం రోడ్డు పక్కన వ్యాపారం కొనసాగిస్తున్నా వారిని రోడ్డుపైకి తోసేస్తూ ఫుట్ పాత్ పైన నిర్మాణాలు చేపడుతూ బాడుగలు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం వారు ఉన్నత అధికారులు స్పందించి రేకుల షెడ్ల నిర్మాణాలు చేసే వారిపై చర్యలు తీసుకొని రవాణా సౌకర్యాలకు అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ రైతు సంఘం డిమాండ్ చేశారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది దీనివలన ఎన్నో రోడ్డు ప్రమాదంలో చోటుచేసుకుంటున్నాయ. పేద మధ్య తరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్నారు రోడ్డు ప్రమాదాలు నివారించుటకు సత్యసాయి జిల్లా సరిహద్దు నుండి ములకలచెరువు చివరి వరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు, రెవెన్యూ, ,పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఇలాంటి వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని, కొత్తకోట నుండి ములకలచెరువుకు వచ్చే ఆర్టీసీ బస్సులు ఆర్టీసీ బస్టాండ్ కు వెళ్లకుండా మూడు రోడ్ల కూడలి లోనే యూటర్న్ తీసుకోవడం వల్ల ప్రజలకు మరియు ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. ఈ విషయంలో ఆర్టీసీ సిబ్బంది నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తుంది కావున సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అట్టి లేనియెడల పార్టీ విధానాలతో అక్రమ దారులను అరికట్టకపోతే తోపుడు బండ్ల వారితో కూలీలతో కార్మికులతో కూడగట్టి పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని ప్రభుత్వాలకు హెచ్చరిస్తున్నాం అని భారత కమ్యూనిస్టు పార్టీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనందు రవికుమార్, సుబ్బన్న ,వెంకటరమణ, లలితమ్మ ,శ్యామలమ్మ, సరస్వతి, రమణమ్మ ,చంద్ర ,తోపుడు బండ్ల వారు , కార్మికులు పాల్గొన్నారు.

## దూర ప్రాంతాలు వెళ్లడానికి బస్సు సౌకర్యాలు కల్పించండి

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఆత్తిగారి దినేష్ , శ్రీహరి



**నందలూరు మేజర్ న్యూస్ :** నందలూరు మండలంలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామాలకి బస్సు సౌకర్యం సరైన సమయపాలన లేదని, దీన్ని వల్ల అసుపత్రులకు వచ్చే రోగులు, పల్లెల నుంచి నందలూరులో చదువు కోసం వచ్చే విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మంగళవారం విజయవాడలోని సచివాలయంలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో భేటిలో రాజంపేట జనసేన అసెంబ్లీ ఇన్చార్జ్ అతికారి దినేష్ తెలియజేశారు, అలాగే నియోజకవర్గంలోని పలు రాజకీయ అంశాలపై ఇరువురు చర్చించారు, అనంతరం, నందలూరు మండల వాసులు నందలూరు రాజంపేట వరకు వెళ్లే బస్సు నందలూరు రాజంపేట ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని, గతంలో ఈ మార్గంలో రెండు బస్సులు నడిచేవని డిపోకు కూడా మంచి లాభాలు వచ్చాయని ఈ బస్సు ఎత్తివేయడంతో విద్యార్థులకు, నిత్యవసరాల కోసం, వైద్యం కోసం రాజంపేటకు వెళ్లాలంటే రెండు మూడు ఆటోలను మారాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ప్రజలకు సౌకర్యవంతంగా ఉన్న ఈ బస్సును రద్దు చేయడం మండల వాసులు, అనారోగ్యంతో ఉన్న వృద్ధులు, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మరలా ఈ బస్సును పునరుద్ధరించవలసిందిగా రాజంపేట జనసేన అసెంబ్లీ ఇంచార్జ్ అతికారి దినేష్ రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకుడు కొట్టే శ్రీహరిమంత్రిదృష్టికితీసుకవెల్లడంజరిగింది. దీనిపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి సానుకూలంగా స్పందించి నందలూరు, రాజంపేట బస్సును పునరుద్ధరిస్తామని అలాగే మండల పరిసర ప్రాంతాలవాసు లకు కూడా సమయానుకూలంగా బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలియజేసినట్లు జనసేన నాయకుడు కొట్టే శ్రీహరి తెలిపారు.

సూర్య

బాలల కథ

# బుడత



## తెలివితేటలు(కథ)

అనగనగా ఒక అడవి. ఆ అడవిలో పులి ఒకటి ఉండేది. పులి అడవిలో గల జంతువులును విచక్షణ రహితంగా చంపుకుతినేది. రోజుకు ఐదు ఆరు జీవులను పొట్టన పెట్టుకునేది. ఒకటి రెండు జీవులను తిని మిగిలిన జీవులును వదలి పోయేది. కేవలం తను శక్తి వంతురాలనని చాటడానికే అన్నీ జీవులును చంపేది. పులి తీరుకి అడవి జంతువులు హడలి పోయేవి. ఎప్పుడు ఏ మూల ఏ జీవిని పులి చంపుతుందోనని భయంతో సగం చచ్చేవి. అడవి జంతువుల బతుకు భయం భయం గా మారింది. పులి బాధ పడలేక కొన్ని జంతువులు ఆ అడవి వదిలి వేరే అడవికి వలస వెళ్లిపోయాయి. ఇలా పులి సృష్టిస్తున్న మారణ కాండకు ఎదురు లేకపోయింది. పులి బాధ పడలేని అడవి జంతువులన్నీ ఒక చోట సమావేశామాయ్యాయి. ఆ సమావేశంలో నిత్యం చస్తూ బతికే బతుకొ ద్దనుకున్నాయి. బతికిన కొన్ని రోజులైనాప్రశాంతంగాబతకాలనితీర్మానించుకున్నాయి. ఆ తీర్మానం ప్రకారం పులికి ఆహారంగా రోజుకో జంతువు వెళ్ళటానికి నిర్ణయించుకున్నాయి. అదే విషయం పులితో వినయంగా చెప్పి బ్రతిమాలాడి ఒప్పించుకున్నాయి. ఈ ఒప్పంద విషయం సింహానికి తెలియదు.



ఒప్పందం ప్రకారం రోజుకో జంతువు పులి ఉన్న గుహకు ఆహారంగా వెళ్ళేవి. అలా కొన్ని రోజులు గడిచిన తరువాత నక్క వంతు వచ్చింది. నక్క పులికి ఆహారంగా వెళ్లింది. నక్కను చూస్తూనే పులి, “ఎత్తులుకు, జిత్తులుకు, పైఎత్తులుకు ,తెలివితేటలకు నక్క పెట్టింది పేరు. నక్క తెలివితేటలు గురించి అడవి జంతువులు కథలు కథలుగా చెప్పుకుంటాయి. ఆ తెలివితేటలున్న నక్క మెదడు నాకు కావాలి. ఇంత కాలం అడవి జంతువులను తిని నా భుజబలం మరింత పెంచుకున్నాను. ఇప్పుడు నీ మెదడు తిని నా బుద్ధి బలం పెంచుకుంటానుఅప్పుడు ఇక అడవిలో ఎదురుండదు “అంది. నక్క చిన్నప్పుడు మేతకు పోయి సింహానికి ఎదురు పడ్డాను. సింహాం ఇలాగే చెప్పి నా మెదడు అడిగింది. ఇవ్వనంటే చంపుతానంది. అలా నా మెదడనుసింహానికి అప్పుడే ఇచ్చేసాను. అప్పుటి నుండీ నా తెలివితేటలు సింహానికి పోయాయి. నేను ఒట్టి తెలివితక్కువ దానినైపోయాను అంది నక్క. “నీకు తెలివితేటలు లేవంటే నేనెలా నమ్మేది “అంది పులి.”ఆ తెలివితేటలే ఉంటే ఏదో ఉపాయంతో ఇప్పుడు నీకు ఆహారంగా రాకుండా తప్పించుకునేదాన్ని”అంది నక్క అమాయకంగా నటిస్తూ. నక్కమాటలు పులికి నిజంగానే తోచాయి. నక్క నిజమే చెబుతుంది అనుకుంది పులి.”మరి నీ తెలితేటలు సింహాం దగ్గర ఉన్నాయి అనటానికి రుజువు “పులి అడిగింది నక్కను .”సింహాం ఆ తెలివితేటలు వాడే నీలాంటి బలవంతుణ్ణి బోల్తా కొట్టిస్తుంది. ఇంత వరుకు సింహాం గాని సింహాం పిల్లలు గాని నీకు ఆహారంగా వచ్చారా?సింహాం ఏదో ఉపాయంతో నీ బారి నుంచి తప్పించుకుంటుంది. నీకు నా తెలివితేటలు కావాలంటే సింహాన్ని చంపి సింహాం మెదడు తిను. అప్పుడు అడవికి రాజువు నువ్వే “అని పులికి నక్క వివరించింది. నిజమే సింహాం ఏదో ఉపాయం ఆలోచించి నా నుండీ తప్పుకు తిరుగుతుంది. ఆ సింహాన్ని వదలకూడ దం టూ పులి సింహాపైకి ఊరికింది. సింహాంతో పోరాడింది. సింహాం పంజా దెబ్బకు చచ్చిపోయింది . పులి బెడద అడవి జంతువులుకు తప్పింది. తన అపార తెలివితేటలతో అడవిలోని జంతువులును కాపాడిన నక్క “తెలివితేటల”ను అడవి జంతువులన్నీ మెచ్చుకున్నాయి.

**రాళ్లబండి సంగంనాయుడు 9490935258**












# అట్టహాసంగా సత్సంగ్ విద్యాలయ రజతోత్సవ వేడుకలు

– పేద గ్రామీణ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కోసమే ఉచిత నాణ్యమైన విద్య – సత్సంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పద్మభూషన్ డాక్టర్ ముంతాజ్ అలీ





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** సత్సంగ్ విద్యాలయ రజతోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.మంగళవారం జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సత్సంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు పద్మ భూషణ్ డాక్టర్ ముంతాజ్ అలీ హాజరయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పేద మరియు గ్రామీణ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించడం కోసమే ఉచిత నాణ్యమైన విద్యను అందించే విధంగాసత్సంగ్ విద్యాలయ గత 24 ఏళ్లుగా ఉచిత విద్యను అందిస్తోంద న్నారు.ఇది ఇలాగే మరో శత సంవత్సరాల కాలంపాటు ఉచిత విద్యను కొనసాగాలని ఆకాంక్షిం చారు.సత్సంగ్ విద్యాలయాలో అభ్యసించిన విద్యార్థులంతా ఉజ్వల భవిష్యత్తును అందుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశీర్వదించారు.1999లో ఇద్దరు విద్యార్థులతో ఒక చిన్న గుడిసెలో ప్రారంభమైన సత్సంగ్ విద్యాలయ నేటికీ 25 పూర్తి చేసుకొని రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు.ప్రస్తుత విద్యా సంవత్సరంలో 230 విద్యార్థులు మరియు 18 మంది అధ్యాపకులతో నాణ్యమైన ఉచిత బోధనను అందిస్తోందన్నారు.ఇక్కడ విద్యార్థులకు ఉచిత భోజనం, పుస్తకాలు,యూనిఫాంతో పాటు ఉచిత విద్యను సామాజిక సేవాభావం కలిగిన దాతల సహాయంతో 10వ తరగతి వరకు గదులు, కంప్యూటర్ ల్యాబ్, గ్రంధాల యం,సైన్స్ ల్యాబ్,విశాలమైన ఆట స్థలాలతో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధన అందిస్తున్నారు. అంతేకా కుండా సాంస్కృతిక కళలు సంగీతం,నాట్యం, యోగ,ఆటపాటలు మరియు లైఫ్ స్కిల్స్ లను దండన లేని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉచితంగా బోధించడం సత్సంగ్ విద్యాలయ విశిష్టత అన్నారు.పేదలకు విద్య,మిథ్యగా మారిన ఈ కాలంలో, సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్నటువంటి పేదల, ఒంటరి మహిళల,ఆర్థికంగా వెనుకబడిన తల్లిదండ్రుల పిల్లలకు మాత్రమే ఈ పాఠశాలలో ప్రవేశం లభిస్తుంది. 2015వ సంవత్సరం నుండి ఇప్పటివరకు 124 మంది సామాన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనపరుస్తూ 10వ తరగతి పరీక్షల్లో 100కి 100 శాతం ఉత్తీర్ణత సాధిం చారు.అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్ర మాలు అహుతు లను,ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు కున్నాయి.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎం.నవాజ్ బాషా,ప్రిన్సిపాల్‌స్టీఫెన్ మాథ్యూస్,విద్యాలయ ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# గ్లోబల్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా మొదటి వార్షికోత్సవ వేడుకలు



**లక్కిరెడ్డిపల్లె మేజర్‌న్యూస్ :** పుస్తకాలతో క్షణం తీరిక లేకుండా ఉన్న విద్యార్థులు ఉల్లాసంగా గడిపారు. పుస్తకాల సంచులు మోస్తూ బండెడు కష్టాన్ని భరించిన వారు ఉపశమనం పొందారు. హోంవర్క్,ప్రాజెక్టు పనులతో అలసిన వారు సేద తీరారు. పాఠశాల వార్షికోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.తమలో దాగి ఉన్న ప్రతిభను చూపి ఔరా అనిపించారు. మండల పరిధిలోని గ్లోబల్ పబ్లిక్ స్కూల్ నందు మొదటి వార్షికోత్సవం ఆ పాఠశాల కరస్పాండెంట్ దాక్షాయణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్కిరెడ్డిపల్లి సీఐ కొండారెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ కొండారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని, విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలు పెంపొం దించుకోవాలని, అన్ని రంగాలలో రాణించాలని, విద్యార్థి దశ నుండి సామాజిక స్పృహ లక్ష్యాలను అలవర్చుకోవాలని, ఇతరులకు సహాయపడే గుణమును పెంపొందిం చుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి,కష్టపడి చదివినప్పుడే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవు తుందని తెలిపారు. విద్యార్థులు సెల్ఫోన్ వినియోగమును పూర్తిగా తగ్గించుకొని టెక్నాలజీ తో విద్యార్థుల ఎదుగుదల కావాలని తెలిపారు.ఇంత గొప్పగా కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.తదుపరి వివిధ అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకు న్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.




# నేడు టీడీపీ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు టిడిపి కార్యాలయంలో నేడు ఉద యం 10 నుండి నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నియోజకవర్గ ప్రజా సమస్యలపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ ప్రజల నుంచి గ్రీవెన్స్ కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డితో పాటు నియోజకవర్గంలోని ప్రతి మండలాల ఎమ్మార్వోలు, ఆర్ఐ లు, సంభందించిన అధికారులు అందుబాటులో ఉంటారని,నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డివిలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించిన ముక్కా రూపానంద రెడ్డి







**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ప్రజల సమస్యలకు సత్వరమే పరిష్కారం అందించాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ %ఁ% కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..వారి సమస్యలపై అర్జీలు స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే పరిష్కరిం చాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బలిజపల్లి గంగమ్మ తల్లి పొంగుబాలు గుడిని ముస్తాబు చేస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణ పరిధిలో ఎంజి రోడ్డు పక్కనేఉన్నకనకదుర్గవెల్డింగ్‌వర్క్స్ ఆవరణం లో వెలసియున్న బలిజపల్లి గంగమ్మ తల్లి పొంగుబాలు కార్యక్రమం నేటి నుండి అనగా బుధవారం గ్రామోత్సవంతో కార్యక్రమం మొదలవుతుందని ఆలయ కమిటీ నిర్వా హకులు శోడిశెట్టి బ్రదర్స్ తెలియజేశారు. వివరాల్లోకెళితే గంగమ్మ తల్లి బుధవారం సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక అలంకరణ తో రైల్వేకోడూరు పట్టణ పురవీధులు ఉండ గ్రామోత్సవం నిర్వహించ బడుతుందని, అలాగే గురువారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం విచ్చేసిన భక్తాదులందరూ పొంగుబాలు స్వయంగా వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారని,అనంతరంబంగారు ఆభరణా లతో అలంకరించిన అమ్మవారిని కనులారా దర్శించిఅమ్మవారిదివ్యఆశీస్సులు పొందాలని ఆలయకమిటీ నిర్వాహకులు తెలియజేశారు.

